GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- నవంబర్ 22-2023 పేజీలు : 4

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్లు దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.

నోట్ : ప్రింట్ పేపర్ ఆర్ఎన్ఐ కి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రాసెసింగ్ చేయబడును.

టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

### కాంగ్రెస్ వచ్చేది లేదు.. చచ్చేదిలేదు..

# భట్టి ముఖ్యమంత్రా?

## మధిర సభలో కేసీఆర్ ఎద్దేవా.!




**టి మీడియా, నవంబర్ 21, మధిర :** కాంగ్రెస్ వచ్చేది లేదు,చచ్చేది లేదు, అరడజను మంది ముఖ్యమంత్రులు :20 సీట్లు కూడా రావు ..మధిర సభలో సీఎం కేసీఆర్భట్టి సీఎం అయ్యేది లేదు. సీఎం కేసీఆర్కాంగ్రెస్ కు 20 మించిరావు ఆయన సీఎం ఎట్లా అవుతాడని కేసీఆర్ ఎద్దేవా ..భట్టి టార్గెట్ గా మధిర ఎన్నికల సభలో సాగిన కేసీఆర్ ప్రసంగం పట్టిలేని భట్టి గెలిస్తే లాభంలేదు. భట్టి నియోజకవర్గానికి ఆర్నెల్లకొకసారి వస్తాడు.రైతుబంధు రావాలంటే కమల్ రాజ్ ను గెలిపించండి. మధిర ఎస్సీ నియోజవర్గం అయినందున కమల్ రాజ్ ను గెలిపిస్తే మొత్తం దళితబంధు ఇస్తాంబోడేపూడి ఎమ్మెల్యేగా ఉండగా ఎండిన వరి కంకులతో శాసనసభకు వచ్చేవారు. నేడు ఆపరిస్థితి లేదు. ఆయకట్టుకు నీరు అందించి పంటలను కాపాడుతున్నాం .. దేశంలోనే ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణ నెంబర్ వన్ సీతారామ ప్రాజక్టు పూర్తీ అయితే 3 కోట్ల నుంచి 4 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యంపొరపాటుగా కాంగ్రెస్ కు ఓటు వేస్తె గోసపడతారు భట్టి సీఎం అయ్యేది లేదు చచ్చేది లేదు ..కాంగ్రెస్ లో అరడజనుమందిముఖ్యమంత్రులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు. కాంగ్రెస్ కు 20 సీట్లకు మించి రావని స్పష్టం చేశారు ..బీఆర్ యస్ అధినేత సీఎం కేసీఆర్ మంగళవారం మధిర ఎన్నికల సభలో సీఎల్పీ నేత భట్టి టార్గెట్ తన ప్రసంగం కొనసాగించారు ..పట్టిలేని భట్టి వల్ల లాభంలేదని కాంగ్రెస్ కు 20 మించి రావు ఆయన సీఎం ఎలా అవుతాడని కేసీఆర్ ప్రశ్నించారు నియోజకవర్గానికి ఆర్నెళ్లకొకసారి వస్తారు చుట్టపు చూపుగా అంటూ భట్టిపై విమర్శలు గుప్పించారు ..ఆయన వల్ల మధిరలో లాభంలేదు.ఎలాంటి అభివృద్ధి జరగలేదు. తమ ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ యస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ ను గెలిపించండి. లేకపోతె పథకాలు రైతు బంద్ కొనసాగాలంటే బీఆర్ యస్ రావాల్సిందే అని కేసీఆర్ అన్నారు . మధిరలో ఎస్సీ లు ఎక్కువగా ఉన్నారు ..ఇది ఎస్సీ నియోజకవర్గం అందువల్ల కమల్ రాజ్ ను గెలిపించండి నియోజకవర్గం మొత్తం దళిత బంధు అమలు జరుపుతాం. భట్టి గెలిస్తే ఇది జరగదు ఇటీవల ఒక టీవీ కార్యక్రమంలో భట్టి అంటున్నాడు. కాంగ్రెస్ వస్తే ధరణి తొలగిస్తారట..దాని బదులు భూమాత తెస్తారట, భూమాత కాదు. భూమేత తెస్తారు ..అని కేసీఆర్ కాంగ్రెస్ వాగ్దానాలపై ఎగతాళి చేశారు ..చింతకాని మండలం మొత్తానికి దళిత బంధు అములు చేశాం ..ఎవరు నన్ను అడగలేదు ..అములు తీరు పరిశీలించేందుకు రాష్ట్రంలో 4 మండలాలను ఎంపిక చేసినప్పుడు నేనే చింతకాని మండలం తీసుకున్న ఎవరు నన్ను అడగలేదు మీ ఎమ్మెల్యే కూడా అడగలేదు ..ఆకాల వర్షాలు వచ్చినప్పడు దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు బోనకల్లు మండలం వచ్చాను తిరిగి వెళు తున్నప్పుడు ఎంపీ నామ కూడా నా పక్కనే ఉన్నారు ..నలుగురు మహిళలు వచ్చారు ..వెంటనే కారు ఆపి కిందకు దిగాను ఏమిటని వారిని అడిగితె మాకు చింతకానిలాగానే దళిత బంధు కావాలని అడిగారు ఇస్తామని చెప్పాను కమల్ రాజ్ ను గెలిపించండి దళిత బంధు ఇచ్చే భాద్యత నాదని హామీ ఇచ్చారు .కాంగ్రెస్ నాయకులూ చెపుతున్నారు 75 సంవత్సరాల్లో 50 సంవత్సరాలు వారే దేశాన్ని పరిపాలించారు ఒరిగింది ఏమిటి 1956 లో తెలంగాణను ఏపీ లో కలిపారు ..58 సంవత్సరాలు ఉద్యమాలు చేసి రాష్ట్రము సాధించుకున్నాం రాష్ట్రము ఇచ్చాం ఇచ్చాం అని చెపుతూన్న కాంగ్రెస్ వల్లనే తెలంగాణ ఆలస్యం అయింది 2004 లో రాష్ట్రం ఇస్తామంటే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నాం జారిందేమిటి చివరకు కేసీఆర్ చచ్చుడో ,తెలంగాణ వచ్చుడో అంటే తప్పని పరిస్థిల్లో ఇవ్వాల్సి వచ్చింది అంతే ఎవరి దయ దాక్షణ్యాలమీదనే తెలంగాణ రాలేదని కేసీఆర్ అన్నారు తెలంగాణ నిత్యం నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి..బోడేపూడి ఎమ్మెల్యేగా ఉండగా నిత్యం ఎండిన వరి కంకులు తీసుకోని అసెంబ్లీకి వచ్చి మాపంటలు ఎండిపోతున్నాయని మొత్తుకునే వారు నేడు ఆపరిస్థితి లేదు ..పంటలకు పుష్కలంగా నీరు ఇస్తున్న చరిత్ర మాది నేడు ధాన్యం పండిస్తున్న నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది సీతారామ ప్రాజక్టు పూర్తీ అయితే నేడు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి . 4 కోట్లకు చేరుకుంటునని కేసీఆర్ అన్నారు ..తెలంగాణలోని ప్రతి అంగుళాన్ని బాగు చేసే భాద్యత నాదే కాంగ్రెసోళ్లను నమ్ముకుంటే గోసపడతారు దళితబంధు ,రైతు బంధు, 24 విద్యుత్ కు మంగళంపాడటం ఖాయమని కేసీఆర్ ప్రజలను హెచ్చరించారు .. ఓటు అనేది వజ్రాయుధం నేను చెప్పే మాటలు గ్రామాలకు వెళ్లి చర్చ పెట్టండి ..ఐదు సంవత్సరాల పాలనా కోసం వ్యక్తిని ఆయన గుణగణాన్ని ,పార్టీని చూసి మీరు ఎన్నుకోవాలి అని హితవు పలికారు ఖమ్మం జిల్లాలోని మధిర, వైరా ఎన్నికల సభల్లో పాల్గొన్న కేసీఆర్ కాంగ్రెస్ పై సెటైర్లు వేశారు మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజ్, వైరా అభ్యర్థి బానోత్ మదన్ లాల్ .. ఖమ్మం ఎంపీ ,బీఆర్ యస్ లోకసభ పక్ష నేత నామ నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం..

# రూ. 750 కోట్ల విలువైన ఆస్తుల జప్తు!




**టీ మీడియా, నవంబర్ 21, న్యూఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో, మనీలాండరింగ్ ఆరోపణల కింద కాంగ్రెస్‌కు చెందిన, యంగ్ ఇండియన్‌లకు చెందిన రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ జప్తు చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో ఢిల్లీ, ముంబై, లక్నో సహా పలు ప్రాంతాల్లో ఏజేఎల్‌కు ఆస్తులు ఉన్నాయని కేంద్ర దర్యాప్తు సంస్థ తెలిపింది. దీని మొత్తం ధర రూ.661.69 కోట్లు.యంగ్ ఇండియన్ ఆస్తి విలువ రూ.90.21 కోట్లు అని సోషల్ మీడియాలో ఈడీ ప్రకటన విడుదల చేసింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇలా చేస్తోందని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నేతలుమండిపడ్డారు. వాస్తవానికి ఈ కంపెనీలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు వాటాలు ఉన్నాయి. ఇదిలావుంటే ఇ డి చర్యపై, కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ స్పందించారు. ఎజెఎల్ ఆస్తులను అటాచ్ చేసినట్లు వార్తలు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో ఖచ్చితంగా ఓటమి నుండి దృష్టిని మరల్చడానికేనని మండిపడ్డారు సంఘ్వీ. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులతో ఎన్నికల్లో తమ ఓటమిని ఆపలేవని అన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీన్ని కొట్టిపారేసిన బీజేపీ.. పక్కా ఆధారాలతోనే కేంద్ర ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయని అంటున్నారు.5 రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రాజస్థాన్, తెలంగాణలో నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగాల్సి ఉంది. మొత్తం ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్నాయి.

### నేషనల్ హెరాల్డ్ పత్రిక వ్యవహారం ఇదీ !

ఏఐసీసీ ఆధ్వర్యంలోని నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రస్తుత 'యంగ్ ఇండియన్' ప్రైవేటు లిమిటెడ్ అధీనంలో ఉంది. దానిని ప్రచురించే సంస్థ పేరు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్). యంగ్ ఇండియన్ కంపెనీకి రాహుల్, సోనియా ప్రమోటర్లుగా ఉన్నారు. అందులో చెరో 38 శాతం వాటా ఉంది. ఈ కంపెనీ కేవలం రూ.50 లక్షలే చెల్లించి.. ఏజేఎల్‌కు కాంగ్రెస్ ఇచ్చిన రూ.90.25 కోట్ల రుణాన్ని రికవరీ చేసే హక్కు పొందడంపై బీజేపీ ఎంపీ సుబ్రమణ్యంస్వామి 2013లో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు.సోనియా, రాహుల్ తదితరులు మోసంతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. గత ఏడాది ఈడీ ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి ప్రస్తుతం విచారణ జరుపుతోంది. ఇటీవలే సోనియా, రాహుల్‌ను ప్రశ్నించింది. ఏజేఎల్‌కు రూ.800 కోట్ల ఆస్తులు ఉన్నాయని.. యంగ్ ఇండియన్ లాభదాయక సంస్థ కాకపోతే దాని భూములు, భవనాలను అద్దెకు ఇవ్వడం వంటి వాణిజ్య కార్యకలాపాలు ఎలా చేపడుతోందని ఈడీ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా, యంగ్ ఇండియన్‌లకు చెందిన ఆస్తులను జప్తు చేసింది.



### కేసీఆర్ అవినీతి వల్లే

# మేడిగడ్డ కుంగింది

## కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు

- పదేళ్లు కేసీఆర్ దండుపాళ్యం
- టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో వనపర్తి ఒక ప్రాముఖ్యత ఉంది. 1952లో సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 1959లో ఆనాటి ప్రధాని నెహ్రూ ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజి ప్రారంభించారు. నేను చదువుకుంది వనపర్తిలోనే నాకు ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉంది. నాడు ఉద్యమ సమయంలో ఏముండే. ఇప్పుడు వందలాది ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకుంటే వారి శిష్యుడు నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకుండు. అభివృద్ధిలో ముందుండాల్సిన వనపర్తి నిరంజన్ రెడ్డి చెడ్డ పేరు తెచ్చారు. వనపర్తి ఎమ్మెల్యే అంటే అత్యంత అవినీతిపరుడనే ముద్ర పడింది. నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండు అని రాష్ట్రమంతా కోడై కూస్తోంది. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదు. మన అభివృద్ధి మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా మీరు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటుండు. చింతమడకకు రోడ్డు వేసింది. సిద్దిపేటలో కేసీఆర్ చదువుకున్న డిగ్రీ కాలేజి కట్టింది కాంగ్రెస్. చిన్నారెడ్డి నాకు పెద్దన్న లాంటి వారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది. తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. తెలంగాణ వస్తే సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని కలలు కన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం. పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయి. సీఆర్, కేసీఆర్, హరీష్, సంతోష్, కవిత కలలు నెరవేరాయి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ కుంగింది. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు. పదేళ్లు కేసీఆర్ దండుపాళ్యం ముఠా రాష్ట్రాన్ని దోచుకుంది. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది.

### మంత్రి నిరంజన్ రెడ్డిపై ఫైర్ :

పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటుండు. లాల్చీ వేసుకున్న ప్రతీ వాడు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతీవాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు. 2018 నుంచి 2021 వరకు 83 వేల మందికి రైతు బీమా ఇచ్చామని నిరంజన్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లలో 83వేల మంది రైతులను పొట్టన పెట్టుకున్న నరహంత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణ వచ్చాక అధికారిక లెక్కల ప్రకారం 91 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులు ఈ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్.కేసీఆర్ కాదా? రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం పప్రకటించింది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పెద్దలతో పాటు మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి , వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘా రెడ్డి ,డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పెద్దలు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల, టౌన్, యూత్ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఆయా మండలాల యువజన సంఘం అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పేదల పొట్టగొట్టి సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే బీజేపీ లక్ష్యం

## కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ



**టీ మీడియా, నవంబర్ 21, ఉదయ్‌పూర్:** పేదల పొట్టగొట్టి సంపన్నులకు దేశ సంపదను దోచిపెట్టడమే బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ లక్ష్యమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఉదయ్‌పూర్‌లోని వల్లభ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పైనుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం ఎన్నికలు వచ్చినప్పుడల్లా విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. 'ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ ఎందుకు దేశంలో విద్వేషాలు రెచ్చగొడుతుంది..? ఇది చాలా మంది మదిలో మెదులుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు నేను సమాధానం చెప్పాలనుకుంటున్నా. బీజేపీ విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి నిరుద్యోగం, రెండు ద్రవ్యోల్బణం. ఈ రెండింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించి ఎన్నికల్లో లబ్ధి పొందడం బీజేపీకి బాగా తెలిసిన విధానం. పేదలు, కూలీలు, రైతులు, గిరిజనులు, దళితులను సంపదకు దూరం చేయడమే బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఇప్పటికే కోటీశ్వరులుగా ఉన్న సంపన్నులకు దేశ సంపదను దోచి పెట్టాలన్నదే వాళ్ల అభిమతం' అని రాహుల్‌గాంధీ విమర్శించారు. రాజస్థాన్‌లో ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మొత్తం 200 అసెంబ్లీ స్థానాలకు ఒకేరోజు పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3న తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెల్లడి కానున్నాయి.

### మణిపూర్‌లో మరోసారి

# చెలరేగిన హింస..

## జవాన్ సహా ఇద్దరు మృతి



**టీ మీడియా, నవంబర్ 21, ఇంఫాల్:** మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. కాంగ్‌పోక్పీ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ఐఆర్‌బీ జవాన్ సహా మరో పౌరుడు మృతిచెందారు. సోమవారం రాత్రి హరోథెలా, కోబ్షా గ్రామాల మధ్య ఘర్షణ చెలరేగడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ బలగాలు అక్కడికి చేరుకున్నాయి. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఐఆర్‌బీ జవాన్, వారి వ్యాన్ నడుపుతున్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. తోటి సిబ్బంది వారిని హుటాహుటిన దవాఖానకు తరలించినప్పటికీ లాభం లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. మృతులను హెన్మిన్లెన్ వైఫే, తంగ్మిన్‌లున్ హాంగ్సింగ్‌గా గుర్తించామన్నారు. కాల్పులకు సంబంధించి కారణాలు ఇంకా తెలియరాలేదని చెప్పారు. ఈనేపథ్యంలో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించామని చెప్పారు. దాడి ఘటనతో సంబంధమున్నవారి కోసం గాలిస్తున్నామన్నారు. కాగా, కుకీ-జో కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకున్నారని ఓ గిరిజన సంస్థ ప్రకటించించింది. దీంతో జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. మణిపూర్‌లో మెయిటీ, కుకీ కమ్యూనిటీల మధ్య రిజర్వేన్ల వివాదం ఈ ఏడాది మే 3న ప్రారంభమైంది. రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటికవరకు సుమారు 200 మంది చనిపోయారు.




# యువత, విద్యార్థుల కలలను భగ్నం చేసిన కాంగ్రెస్

## ప్రధాని నరేంద్ర మోదీ

**టీ మీడియా, నవంబర్ 21, జైపూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో ఉంటే అది సమాజానికి అంత హాని తలపెడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్‌లోని కోటాలో మంగళవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ర్యాలీకి పూర్తి భద్రత కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. పేపర్ లీక్ బాధ్యులని తాము జైలుకు పంపుతామని, ఇది మోదీ గ్యారంటీ అని చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు శిక్షణ కోసం కోటాకు వస్తారని, విద్యార్థులు, యువత కలలను కాంగ్రెస్ చిదిమేసిందని దుయ్యబట్టారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. అశోక్ గెహ్లాట్ మాయాజాలం రాజస్థాన్ ప్రజల శక్తి ముందు పనిచేయదని స్పష్టం చేశారు. డిసెంబర్ 3న రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందని ప్రధాని పేర్కొన్నారు. అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రాజస్థాన్ యువత కాంగ్రెస్ నుంచి స్వేచ్ఛ కావాలని కోరుతున్నారన్నారు.



# తెలంగాణలో మూడు రోజులు వర్షాలు

**టీ మీడియా, నవంబర్ 21,హైదరాబాద్ :** తెలంగాణలో వర్షాలపై వాతావరణశాఖ కీలక ప్రకటన చేసింది. వచ్చే మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం హైదరాబాద్ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలతో వచ్చే మూడు రోజులు రాష్ట్రంలోని పలుచోట్ల వర్షాలు కురుస్తాయని చెప్పారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈశాన్య దిశ నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న కిందిస్థాయి గాలుల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.3 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19.1 డిగ్రీలుగా నమోదయ్యాయి. గాలిలో తేమ 41 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇక హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23-26 వరకు హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షాలు పడతాయన్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు.



### బీఆర్ఎస్ నేత ఇంట్లో

# రూ. 5 కోట్ల నగదు..!

**టీ మీడియా, నవంబర్ 21,హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. దీంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అన్ని పార్టీలు ఇప్పటికే పలు రకాల గిఫ్ట్ లతో పాటు విభిన్న రీతిలో నగదును అందజేస్తున్నారు. దీంతో పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే భారీ నగదును పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో పట్టుబడుతున్న నగదుతో పాటు బంగారం, బహుమతులను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే, తాజాగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రఫిక్ అనే వ్యాపార వేత్త, బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో భారీగా నగదును ఐటీ అధికారులు పట్టుకున్నారు. బీఆర్ఎస్ నేత ఇంట్లో సుమారు 5 కోట్ల రూపాయలకు పైగా నగదు పట్టు బడినట్టు ఐటీ అధికారులు పేర్కొన్నారు. డబ్బులు లెక్కించడం కోసం క్యాష్ కౌంటింగ్ మిషన్లను ఆదాయపు పన్ను శాఖ అధికారులు లోపలికి తీసుకెళ్లారు. ఎంత డబ్బును స్వాధీనం చేసుకున్నారు అనే విషయాన్ని అధికారులు ఇంకా ప్రకటించలేదు. ఉదయం నుంచి రఫిక్ జిన్నింగ్ మిల్లులో ఐటీ రైడ్స్ కొనసాగుతున్నాయి. ఈ డబ్బులు ఎక్కడ నుచి వచ్చింది అంటూ ఐటీ అధికారులు బీఆర్ఎస్ నేత రఫిక్ ను ప్రశ్నిస్తున్నారు.

# ఆర్ఆర్‌టీఎస్ ప్రాజెక్టకు 415 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేయండి

- ఢిల్లీ సర్కారును ఆదేశించిన సుప్రీంకోర్టు

**టీ మీడియా, నవంబర్ 21, న్యూఢిల్లీ:**

వాణిజ్య ప్రకటనల కోసం కేటాయించిన నిధుల్లోని సుమారు రూ.415 కోట్లును ఆర్ఆర్‌టీఎస్ ప్రాజెక్టుకు బదిలీ చేయాలని ఢిల్లీ సర్కారును సుప్రీంకోర్టు ఆదేశించింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ వారం రోజుల లోగా డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయకుంటే, అప్పుడు ఈ ఆదేశాల్లో తక్షణమే అమలులోకి వస్తాయని జస్టిస్ సంజయ్ తెలిపారు. తమ ఆదేశాలను తప్పకుండా పాటించాలని ధర్మాసనం తెలిపింది. ఆ బెంచ్‌లో జస్టిస్ సుధాన్షు దులియా ఉన్నారు. గత మూడేళ్ల నుంచి ఢిల్లీ ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్ల కోసం 1100 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది 550 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధుల నుంచి కొంత భాగాన్ని సెమీహైస్పీడ్ రీజినల్ రెయిల్ సర్వీస్ ప్రాజెక్టుకు కేటాయించాలని కోరుతూ సుప్రీం ఆదేశించింది. ఢిల్లీ, మీరట్, అల్వార్, పానిపాట్ కోసం ఆర్ఆర్టీఎస్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టును చేపట్టారు. అడ్వర్టైజ్మెంట్ కోసం ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించారని, ఆ నిధుల నుంచి 415 కోట్లను ఆర్ఆర్టీఎస్‌కు రెండు నెలల్లో ఇవ్వాలని జూలై 24వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

### అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

# లెక్కింపు కేంద్రాల్లో సర్వం సిద్ధం

**టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్ :** నేపథ్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం లెక్కింపునకు సంబంధించి ఇప్పటి నుంచే సర్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 49 లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే పనులు స్టార్ట్ చేసింది ఈసీ.హైదరాబాద్ మహానగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఎన్నికల సంఘం అధికారులు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన




జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 49 ఓట్ల లెక్కింపు కేంద్రాల వివరాలుముషీరాబాద్ - ఏవీ కళాశాల, దోమల్ గూడ.మలక్‌పేట - ఇండోర్ స్టేడియం, అంబర్ పేట, రెడ్డి ఉమెన్స్ కళాశాల, నారాయణగూడ,ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ - కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడ.సనత్ నగర్-కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఓయూ క్యాంపస్.నాంపల్లి - జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్, మాసబ్ ట్యాంక్.కార్వాన్ - ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మాసబ్ ట్యాంక్.గోషామహల్ - తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి.చార్మినార్ - కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, నాంపల్లి.చాంద్రాయణగుట్ట - నిజాం కళాశాల, బషీర్ బాగ్.యాకత్ పురా - సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ, నాంపల్లి. బహదూర్ పురా - అరోరా కళాశాల, బండ్లగూడ.సికింద్రాబాద్ - డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, ఓయూ. కంటోన్మెంట్ - వెస్లీ కళాశాల, సికింద్రాబాద్.రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు:ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల ఎక్కింపు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎల్బీనగర్ నియోజకవర్గ లెక్కింపు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, రాజేంద్ర నగర్, చేవెళ్ల, షాద్ నగర్ నియోజకవర్గాల కౌటింగ్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి బాలయోగి స్టేడియం, గచ్చిబౌలిలో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.ఇక తెలంగాణ వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా, డిసెంబర్ 3వ తేదీన కౌటింగ్ చేపట్టేందుకు ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### అసెంబ్లీ ఎన్నికల బరిలో...

# నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు

- 62 శాతం మంది తీవ్ర ల్లోనిందితులు

**టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్ :** తెలంగాణ శాసన సభకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో దాదాపు 62 శాతం మంది తీవ్ర నేరాల కేసుల్లో నిందితులని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడించింది. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అభ్యర్థులు తమ నామినేషన్లతోపాటు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా వారి నేర చరిత్ర వెలుగులోకి వచ్చిందన్నారు.తెలంగాణ ఎన్నికలలో 119 స్థానాలకు గాను 360 మంది ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉండగా అందులో 226 మంది అభ్యర్థులపై నేర చరిత్ర కలిగి ఉన్నట్టు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్





తెలిపింది. ఓటర్లను చైతన్య పరిచే క్రమంలో అభ్యర్థుల ఎన్నికల ఆఫిడఫిట్‌లను పరిశీలించి నేర చరిత్ర కలిగినఅభ్యర్థుల డేటాను విడుదల చేసింది. రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల వేటలో నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల్న ఎక్కువ మందికి టికెట్ లను కేటాయించినట్టు ఫోరం ఫర్ గుడ్ గవర్ననెన్స్ తెలిపింది.ఇలాంటి నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని తెలిపారు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు. సుప్రీం కోర్టు నిబంధనలు పక్కన పెట్టి రాజకీయ పార్టీలు నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లను కేటాయించిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నన్స్ పేర్కొంది. అన్ని ప్రధాన పార్టీల్లో అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉండటంతో అందరూ సైలెంట్ గా ఉన్నారన్నారు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు. ఇక ఏ పార్టీ నుండి గెలిచినా, 60 శాతంకు పైగా అభ్యర్థులు ఈసారి అసెంబ్లీలో ఉంటారని ఫోరం ఫర్ గుడ్ గవర్ననెన్స్ అభిప్రాయపడుతోంది.దేశంలో నేర చరిత్ర కలిగిన ఎమ్మెల్యేలలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉండే అవకాశం ఉన్నట్టు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. బీఆర్ఎస్ అభ్యర్థుల్లో గంగుల కమలకర్‌పై అత్యధికంగా 10 కేసులు, కేటీ రామారావుపై 8, సబితా ఇంద్రారెడ్డి పైన 5 కేసులు, సైదిరెడ్డిపై 5 కేసులు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై 89 కేసులు, ఖానాపూర్ అభ్యర్థి వెడ్మ బోజ్జుపై 52కేసులు, జగ్గారెడ్డిపై 20కేసులు ఉన్నట్టు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. బీజేపీ పార్టీలో ఎమ్మెల్యే రాజా సింగ్ పై అత్యదికంగా 89 కేసులు ఉన్నాయి. బండి సంజయ్ పై 59, సోయం బాపురావుపై55, రాఘునందన్ రావుపై 20 కేసులు ఉన్నట్టు తెలిపింది ఫోర్ ఫర్ గుడ్ గవర్నెన్స్.నేర చరిత్ర ఉన్న అభ్యర్థులందరు వారి కేసుల వివరాలు బహిరంగంగా వెల్లడించాల్సి ఉంది. కానీ ఇందులో బీఆర్ఎస్ మినహ మిగతా పార్టీలు ప్రకటించలేదు. పార్టీల అభ్యర్థులు ఓటు అడిగే ముందు ఏ సందర్భంలో కేసుల నమోదు అయ్యాయో వివరాలు ఇస్తే ఓటర్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు. ఓటు వేసేమందు అభ్యర్థుల నేర చరిత్రను ఓటర్ అలోచిస్తడో లేదో వేచి చూడాలి..!

### రాజస్థాన్‌లో కులగణన చేపడతాం

# ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ

**టీ మీడియా, నవంబర్ 21, జైపూర్ :** తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే .. రాజస్థాన్‌లో కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మంగళవారం ఎన్నికల మేనిఫెస్టోను రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేపర్ లీక్ ముప్పును ఎదుర్కొనేందుకు కొత్త చట్టం తీసుకువస్తామని ప్రకటించారు. మహిళలు, అణగారిన వర్గాల సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తామని అన్నారు. జైపూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్



పైలెట్‌లు కూడా పాల్గొన్నారు. పంచాయితీ స్థాయిలో ఉద్యోగాల కోసం కొత్త ఉపాధి పథకం, ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు రూ. 400 వంటగ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ లబ్ధిదారులకు ఇచ్చే మొత్తాన్ని రూ. 25 లక్షల నుండి రూ. 50 లక్షలకు పెంచుతామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రైతులకు రూ.2లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, స్వామినాథన్ కమిషన్ ప్రకారం కనీస మద్దతు ధర ఇస్తామని ప్రకటించింది. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛను విధానంపై చట్టం, ప్రభుత్వ కాలేజీలో చేరే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ప్రకృతి విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు రూ.15లక్షల వరకు బీమా పథకాన్ని ప్రకటించాయి. 200 నియోజకవర్గాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.




# ప్రపంచంలో పొరపాటున కూడా నిజాలు మాట్లాడని ఏకైక ప్రధాని నరేంద్రమోదీ

## జైరామ్ రమేశ్

**టీ మీడియా, నవంబర్ 21, జైపూర్:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉండటంతో రాజకీయ వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రెండు పార్టీల నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయం రసవత్తరంగా మారింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రధాని నరేంద్రమోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. రాజస్థాన్‌లో గత ఐదేండ్లుగా తాము చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరుతున్నామని, బీజేపీ నేతలు మాత్రం విద్వేష ప్రసంగాలు, అసత్యపు ప్రచారంతో ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నదని జైరామ్ రమేశ్ ఆరోపించారు. ఈ ప్రపంచంలో పొరపాటున కూడా నిజాలు మాట్లాడని ఏకైక ప్రధాని నరేంద్రమోదీ అని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నరేంద్రమోదీ తీసుకొచ్చిన అతిపెద్ద పథకం పేరు 'ప్రైమ్ మినిస్టర్ జూట్ బోలో యోజన' అని ఆయన మండిపడ్డారు. తాము రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తున్నామని, మళ్లీ గెలిపిస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 భృతి చెల్లిస్తామని చెబుతున్నామని జైరామ్ రమేశ్ తెలిపారు. ప్రధాని మోదీ, ఇతర బీజేపీ నేతలు మాత్రం రాజస్థాన్‌లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అసత్యపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లో, ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో అత్యాచారాలు జరగడం లేదా..? అని ప్రశ్నించారు.



# మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల చేసిన సిఎం జగన్

**టీ మీడియా, నవంబర్ 21,అమరావతి :** ఓఎన్జీసీ పైపులైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులను విడుదల చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం విడుదల చేశారు. మంగళవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. పైపులైను ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.69,000 చొప్పున మొత్తంగా రూ.161.86 కోట్లను సీఎం బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ... సిఎం ఈరోజు తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద మత్స్యకారులకు మేలు చేసే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గనాల్సి ఉంది. తిరుపతిజిల్లా వాకుడు మండలం రాయదరువు వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు, పులికాట్ సరస్సు ముఖద్వారం పునరుద్ధరణ పనుల సహా మరికొన్ని పనులను సిఎం ప్రారంభించాల్సి ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ముఖ్యమంత్రి తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.



# కాంగ్రెస్ కు ఓటేయండి.. తెలంగాణ ఓటర్లకు స్టాలిన్ పిలుపు

**టీ మీడియా, నవంబర్ 21, చెన్నై :** తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) ప్రకటించింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక ప్రకటనలో కోరారు. తమిళనాడులో డీఎంకే కాంగ్రెస్‌కు మిత్రపక్షం, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష భారత కూటమిలో రెండు పార్టీలు ఒకే గూటికి చేరుకున్నాయి. దీనిలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ కు ఆ పార్టీ మద్దతు ప్రకటించింది..

# దండుపాళ్యం ముఠాగా బిఆర్ఎస్ నాయకులు


## మూడోసారి అధికారం ఇస్తే మనవడికి మంత్రి పదవి టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సెటైర్

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :** కేసీఆర్ కు మూడోసారి అధికారం ఇస్తే ఆయన మనవడికి కూడా మంత్రి పదవి ఇస్తాడంటూ సెటైర్ వేశారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి .ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు ఎదురైనా.ఏపీలో పార్టీ నష్టపోయినా.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి అని కోరారు. పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు దండుపాళ్యం ముఠా మాదిరిగా దోచుకున్నారని, ఈ సారి అవకాశం ఇస్తే ప్రజల ప్రాణాలే కాదు.. కిడ్నీలను కూడా అమ్ముకుని.. బలిపశువులను చేస్తారని ఆరోపించారు.వనపర్తిలో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాక ముందు.. వచ్చాక కూడా పాలమూరు జిల్లా అభివృద్ధిలో వెనుకబడే ఉందన్నారు . వనరులు ఉన్నా.. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయలన్న ఆలోచన చేయకపోవడం వల్ల వెనుకబాటుకు గురైందన్నారు.రాష్ట్రానికి పాలమూరు బిడ్డ నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.పాలమూరు జిల్లా వలసల జిల్లాగా కాకుండా అభివృద్ధికి నమూనగా రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దే అవకాశం ఈ జిల్లా బిడ్డలు తీసుకోవాలని కోరారు.మంత్రి నిరంజన్ రెడ్డి నీళ్ల నిరంజన్ కాదు.. కమీషన్ల నిరంజన్ అని ఆరోపించారు రేవంత్ రెడ్డి. ఉద్యమ టైమ్ లో ఏమీ లేదని చెప్పిన నిరంజన్ కు వందల ఎకరాలు ఎక్కడివని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌజ్ లు కట్టుకుంటుంటే%ూ% మంత్రి నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌజ్ లు కట్టుకుంటున్నారని చెప్పారు.నిరంజన్ రెడ్డి వందల ఎకరాల భూములను కబ్జా పెట్టాడని ఆరోపించారు. గుడి, బడి తేడా లేకుండా భూములన్నీ నిరంజన్ రెడ్డి మింగేశారని చెప్పారు.గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటకే నిధులు కేటాయించారని చెప్పారు. కేసీఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి, రోడ్డు వేసింది అనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కదా అని అన్నారు. 9 ఏళ్లలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. తెలంగాణ వచ్చాక 4 కోట్ల ప్రజల కలలు నెరవేరాయా..? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకుల ఇండ్లల్లో మాత్రమే కనకవర్షం కురిసింది.. కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం మాత్రం కుప్పకూలింది అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు.వ్యవసాయ మంత్రికి వ్యవసాయం గురించి తెలుసో తెలియదో తనకు మాత్రం తెలియదన్నారు. లాల్చీ వేసుకున్న వారు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టుకున్న వారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు అన్నారు.మంత్రి నిరంజన్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డిలా అనుకుంటున్నాడని, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు నిరంజన్ రెడ్డి తీరు ఉందన్నారు. రైతులను పొట్టనపెట్టుకున్న నరహంతక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జి. చిన్నారెడ్డి తెలంగాణ సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యారంగంలో వనపర్తిని అనాడు నెహ్రూ ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వనపర్తికి తెలంగాణ సాధనలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.



# ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని ముద్ర వేసిన పార్టీలను పక్కన పెట్టాలి

- **హెూం మంత్రి మహమూద్ అలీ**



**టీ మీడియా, నవంబర్ 21, జయశంకర్ భూపాపల్లి :**

అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు చేసింది ఏమీలేదు. ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని ముద్ర వేసిన పార్టీలను పక్కన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముస్లింల సంక్షేమం కోసం పెద్ద పీట వేశారన్నారు. మైనారిటీ విద్యార్థుల చదువుల కోసం నూతనంగా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు షాదీ ముబారక్ ఇవ్వాలని ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుంది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ముస్లిం కుటుంబ సభ్యులకు ఒకటే విన్నపం.. మన కోసం మన అభ్యున్నతి కోసం పాటు పడుతున్న కేసీఆర్ నాయకత్వం కొనసాగలంటే మళ్లీ భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణా రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేసిన రేవంత్‌రెడ్డి తెలుగుదేశం, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు కాంగ్రెస్‌ను నడిపిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బసవరాజు సారయ్య, ముస్లిం నేతలు పాల్గొన్నారు.



## టీడీపీ నుంచి బిఆర్ఎస్ లో చేరిక

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ గంధం బాలపీరు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివృద్ధి కార్య క్రమాలకు ఆకర్షితులై వనపర్తి టౌన్ గాంధీనగర్ యందు తన నివాస సముదాయంలో తన అనుచరులు బాలయ్య, గంధం రాముడు, గంధం చంద్రయ్య,తో పాటు చాదాపు 250 మందితో టీడీపీ నుంచి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకన్నారు. ఇట్టి కార్యక్రమంలో భూపేష్ కుమార్ , చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణను ఇవాళ అప్పులపాలు చేశారు

- **నిర్మలా సీతారామన్**



**టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్ :'**

బంగారు తెలంగాణను ఇవాళ అప్పులపాలు చేశారు '' అని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్‌లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరపున ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ... తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని విపక్ష నేతలు సైతం కొనియాడుతున్నారని, రాష్ట్రంలోనూ అభివఅద్ధి జరగాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక లోటును దాచిపెడుతోందని ఆరోపించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారుతోందన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కేంద్రం కఅషి చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. ''బంగారు తెలంగాణను ఇవాళ అప్పులపాలు చేశారు. ఒక్క ప్రాజెక్టు కూడా సరిగా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. హైదరాబాద్‌లో ఎప్పట్నుంచో ఉన్న పరిశ్రమలు చూపిస్తున్నారు తప్ప ఇతర జిల్లాల్లో అభివఅద్ధి జరగలేదు'' అని నిర్మల ఆరోపించారు.

## మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై వైసీపీ సర్కార్‌కు చిత్తశుద్ధి ఏది.?

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**టీ మీడియా, నవంబర్ 21, అమరావతి:**

మత్స్యకారుల సంక్షేమం... ఉపాధి కల్పనపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కడలిని, కాయా కష్టాన్ని నమ్ముకొని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచమత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జలవనరులు ఉన్నాయని.. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై రాష్ట్ర పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్యకారుల ఉపాధికి, వేటకి సౌలభ్యం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తామని... హార్బర్లు కట్టేస్తామని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం.. మత్స్యకారులకు జెట్టీలు, హార్బర్లు నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం చేస్తున్న ఖర్చుతో ఒక హార్బర్ నిర్మించవచ్చన్నారు. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండ కొట్టేసి మహల్ నిర్మించుకోవడమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో కూడా నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని మండిపడ్డారు. వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.



## పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీఆర్ఎస్ సభకు పక్కాగా ఏర్పాట్లు

- **మంత్రి తలసాని**

**టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్ :**

ఈ నెల 25 వ తేదీన పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్‌తో కలిసి పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణంలోకి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా నగరంలోని 24 నియోజకవర్గాల నుంచి వచ్చే పార్టీ శ్రేణుల వాహనాల పార్కింగ్ కోసం 24 ప్రాంతాలను గుర్తించా మని, అక్కడ కూడా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## లష్కరే తోయిబాపై బ్యాన్ ప్రకటించిన ఇజ్రాయిల్


**టీ మీడియా, నవంబర్ 21, గాజా:**



ముంబైపై ఉగ్రదాడులు జరిగి 15 ఏళ్లు కావొస్తోంది. ఈ నేపథ్యంలో లష్కరే తోయిబా సంస్థపై ఇజ్రాయిల్ నిషేధం ప్రకటించింది. ముంబైపై జరిగిన దాడులు ప్రాణాంతకమైనవని, ఆ ఉగ్ర సంస్థను క్షమించేది లేదని ఇజ్రాయిల్ తెలిపింది. అయితే భారత సర్కారు సూచన లేకుండానే ఇజ్రాయిల్ తాజాగా ఈ ప్రకటన చేయడం గమనార్హం. లష్కరే సంస్థ గురించి సమగ్ర సమాచారం సేకరించిన ఇజ్రాయిల్.. ఆ సంస్థను ఉగ్రవాద నిషేధ జాబితాలో చేర్చింది. భారత్‌లో ఉన్న ఇజ్రాయిల్ ఎంబసీ ఇవాళ దీనిపై ఓ ప్రకటన రిలీజ్ చేసింది. వందల మంది భారతీయ పౌరుల హత్యకు ఆ ఉగ్ర సంస్థ కారణమని ఇజ్రాయిల్ పేర్కొన్నది. 2008, నవంబర్ 26వ తేదీన జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు ఇజ్రాయిల్ చెప్పింది. ముంబై దాడుల్లో ఉగ్రవాదులకు బలైన వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపింది. శాంతియుత భవిష్యత్తు కోసం ఇండియాకు బాసటగా ఉంటామని ఇజ్రాయిల్ చెప్పింది.

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

**టీ మీడియా, నవంబర్ 21, అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఐఆర్ఆర్ అ లై న్ మెం ట్ లో అక్రమాలకు పాల్పడ్డారంటూ చంద్రబాబుపై ఏపీ సీఐడీ కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేశారు. సీఐడీ సమయం కోరడంతో విచారణను ఈ నెల 23కు న్యాయమూర్తి వాయిదా వేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులు చంద్రబాబుకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సోమవారం బెయిల్ మంజూరుచేసిన విషయం తెలిసిందే. ఈ నెల 28న రాజమండ్రి జైలుకు వెళ్లాల్సిన పనిలేదని స్పష్టం చేసింది. అయితే నవంబర్ 30న ఏసీబీ కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

## విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్‌ను.. రికాం లేకుండా గెలిపించాలి

- **మంత్రి హరీశ్ రావు**



**టీ మీడియా, నవంబర్ 21, సిద్దిపేట :**

ఎన్నికలు అంటే మూడు రోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్, మన అభివృద్ధి. సీఎం కేసీఆర్ సీఎం అయ్యాక హుస్నాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. గతంలో ఎంతో మంది వచ్చి వెళ్లారు. నీళ్ళు ఇవ్వలేదు, రోడ్లు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో నేడు హుస్నాబాద్ అభివృద్ధి చెందుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ రోడ్ షో లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ వల్ల కాళేశ్వరం అయ్యింది. శనిగరం ద్వారా నీళ్లు వస్తున్నాయి. అన్ని గ్రామాలకు మహిళా భవనాలు పూర్తి చేశామన్నారు. కరోనా వచ్చిన నాడు ఎవరు రాలేదు. కాంగ్రెస్ వాళ్లు ఎక్కడ ఉన్నరని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి కర్ణాటకలో మోసం చేశారు. వాళ్ల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే కైలాసం ఆటలో పాము మింగినట్టే. ఆరు గ్యారెంటీలు ఏమో గానీ, ఆరు నెలలకు ఒక్కరూ సీఎం అవుతారన్నారు. పొన్నం ప్రభాకర్ పెద్ద పెద్ద పోస్టర్లు వేశారు. వాళ్ల దాంట్లో ఉన్న దానికంటే మన మేనిఫెస్టో ఎంతో మంచిద న్నారు. బీజేపీ వాళ్లు కరెంట్‌కు మీటర్లు అంటే, కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ అంటున్నారు. విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ ను, విరామం లేకుండా గెలిపించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. కాంగ్రెస్ నమ్మితే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్టేనని, ఎమ్మెల్యేగా సతీష్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## అనుమానాస్పదంగా అనిపించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

**టీ మీడియా , నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**



సమస్యలు లేదా ఎన్నికల పారదర్శకత పై ప్రజలు నేరుగా నా మొబైల్ నెంబర్ 8712657698 కు ఫోన్ చేయవచ్చు - కొల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఇలియాస్ కే .పి .ఏ ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశం తమ దృష్టికి వచ్చిన క్షుణ్ణంగా పరిశీలించాలనీ ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఇలియాస్ కే .పి .ఏ ఆదేశించారు. మంగళవారము ఉదయము జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎక్కడైనా ఎన్నికల ప్రభావిత అంశం ప్రజల దృష్టికి వస్తె నా మొబైల్ నెంబర్ 87126 57698 కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలను సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రభావిత అంశాల పైనే దృష్టి పెట్టాలని సూచించారు. నివేదికలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ఆనంతరం ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను, ఈ నెల 30 వ తేదిన జరుగబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ పరంగా తీసుకున్నా చర్యలను నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పోలీస్ అబ్జర్వర్ కు వివారించారు. అందులో భాగంగా ఎన్నికల కోడ్ నుండి ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, ఇతర వస్తువులు, సీజ్ చేసిన లిక్కర్ కేసుల వివరాలు, ఎంసీసీ వాయిలెన్స్ కేసుల వివరాలు, సర్వ్ చేసిన ఎన్ బి వివరాలు, బైండోవర్ కేసులు వివరాలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా డిపాజిట్ చేసిన ఆర్మ్స్ వివరాలు, గత అసెంబ్లీ ఎన్నికల లో నమోదు అయిన కేసుల వివరాలు తెలియజేశారు. జిల్లా లో ఉన్న నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసిన రూట్స్ ను, ఆర్మ్ రూట్ మొబైల్స్ వివరాలు తెలియజేశారు. జిల్లా సరి హద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఏ ఇన్సిడెంట్ జరిగిన తక్షణ చర్యలు చేపట్టేవిధంగా %ాు=% టీమ్ లు, సి. ఐ ల అధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు విధులలో ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నియమించిన సిబ్బంది వివరాలు తెలియజేశారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కెసిఆర్

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి మండలం పెద్దగూడెం కడుకుంట్ల రాఘవేంద్ర కాలనీ మెంటే పల్లి గ్రామాలలో బిజెపి వనపర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతుతో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి బూజల అనుజ్ఞ రెడ్డి ఓటరు మహాశయులను కలుస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలంగాణ ఏర్పడితే మా ఉద్యోగాలు మాకు వస్తాయని నమ్మిన యువతకు ఖాళీగా ఉన్న రెండు లక్షల 90 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకుండా, వేసిన అర కోర నోటిఫికేషన్లతో టీఎస్పీఎస్సీ పరీక్షలలో హాజరైన 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారం చేసి పరీక్ష పేపర్లను లీక్ చేసిన దుర్మార్గ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, బిజెపి అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీ జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని బిజెపి పార్టీ హామీ ఇచ్చిందని నరేంద్ర మోడీ సారథ్యంలో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడితే డబుల్ ఇంజన్ సర్కారులో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందని కావున ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ప్రచారంలో జనసేన జిల్లా అధ్యక్షులు ముకుంద నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం సుమన్ మాదిగ, బిజెపి నాయకులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, దేవేందర్, సంద వెంకటేష్, కే రాజేష్ , గుంటి శివ, ఓం ప్రకాష్, రాఘవేందర్, జైపాల్ ఆయా గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గంగపుత్రుల కుటుంబాల్లో సంతోషం నింపడమే బీఆర్ఎస్ లక్ష్యం

- **ఎమ్మెల్సీ కవిత**



**టీ మీడియా, నవంబర్ 21, నిజామాబాద్ :**

సమైక్య పాలనలో రూ.400 కోట్లు కూడా లేని మత్స్య పరిశ్రమను రూ.30వేల కోట్లకు కేసీఆర్ నాయకత్వంలో పెంచుకున్నామని, మరింత పెంచుకునేందుకు తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవితతో గంగపుత్ర సంఘం సభ్యులు భేటీ అయ్యారు. ప్రతి గంగపుత్ర కుటుంబంలో సంతోషం నింపటమే తమ లక్ష్యమని, అందుకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గంగపుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ నాయకులు అళ్లుల నారాయణ, బట్టు సాయిరాం, తోపారం గంగాధర్, బాల గంగాధర్, రమేష్ తో పాటు గంగపుత్ర సంఘానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రూ .9 వేల కోట్లు చెల్లించాలంటూ బైజూస్‌కు ఈడి నోటీసులు

**టీ మీడియా, నవంబర్ 21, న్యూఢిల్లీ :**




ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) నోటీసులు జారీ చేసింది. విదేశీ నిధుల చట్టాలు (ఫెమా) ఉల్లంఘించినందుకు రూ.9000 కోట్లు చెల్లించాల్సిందిగా ఆ సంస్థకు ఈడి నోటీసులిచ్చినట్లు సంబంధిత వర్గాలు మంగళవారం తెలిపాయి. అయితే ఈ వార్తలను బైజూస్ ఖండించింది. ఈడి నుండి తమకు ఎలాంటి నోటీసులు రాలేదని తెలిపారు. 2011 నుండి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) రూపంలో రూ.28 వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడుల రూపంలో ఇతర దేశాలకు రూ.9,754 కోట్లను బైజూస్ తరలించినట్లు పేర్కొన్నాయి. దీంతో ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద నోటీసులిచ్చినట్లు వెల్లడించాయి. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకుంది. కరోనా సమయంలో మరింత పాపులర్ అయ్యింది. అయితే ఆ తర్వాత భారీ నష్టాల్లో కూరుకుపోయింది.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

- **సమావేశంలో పాల్గొన్న గ్రంధాలయ చైర్మన్**

**టీ మీడియా, నవంబర్ 21, లక్షెట్టిపేట :**



ఎస్సీ,ఎస్టీ ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనుంటానని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ రేణిగుంట్ల ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హల్ లో అంబేద్కర్ వాదులు ఆయనకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తాను గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా 30 కోట్లతో అదునాతన హంగులతో జిల్లా కేంద్రంలో లైబ్రరీ నిర్మాణానికి కృషి చేశామన్నారు. ఇప్పటికే ఉచిత కోచింగ్ ద్వారా 140 మంది ఉద్యోగాలు సాధించారన్నారు. త్వరలోనే లక్షెట్టిపేటలో కోటి రూపాయలతో లైబ్రరీ నిర్మిస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీలు ఏ అన్యాయం జరిగిన తనను సంప్రదించలన్నారు. వివిధ సంఘాల నాయకులు,దండేపల్లి, లక్షెట్టిపేట యూత్ సభ్యులు కొల్లూరి రవికుమార్, దర్శనాల నవీన్ కుమార్,కళ్లేపల్లి విక్రమ్,శతరాజి ఈశ్వర్,మేకల దిలీప్,శనిగరపు శ్రీకాంత్, దావుల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోనూ ఐటీ సోదాలు..

**టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్:**



ఎన్నికల వేళ రాష్ట్రంలో ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పలువురు అభ్యర్థుల ఇండ్లు, కార్యాలయాలు, పరిశ్రమల్లో సోదాలు నిర్వహించిన అధికారులు.. తాజాగా చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివెక్ ఇండ్లు, ఆఫీసులపై దాడులు చేశారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ, బంజారాహిల్స్, మంచిర్యాలలో సోదాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా సోదాలు చేస్తున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోని పలువురు వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్ల ఇండ్లలో తనిఖీలు చేస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త రఫిక్ జీవానీ ఇంటిపై కూడా దాడి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర శ్యాం నాయక్ ఫిర్యాదు మేరకు రఫిక్ ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు సమాచారం. కాగా, సోమాజీగూడలోని మాజీ ఎంపీ వివేక్ ఇంట్లో ఐటీ, ఈడీ సోదాలు ముగిశాయి. మంగళవారం ఉదయం 5 గంటల నుంచి ఆయన ఇంట్లో రెండు సంస్థలకు చెందిన అధికారులు తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం బ్యాంకు ఖాతాలో నగదు బదిలీకి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.

# పంట రుణాలు వేగవంతం చేయాలి

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్



**టీ మీడియా, నవంబర్ 21,పార్వతీపురం :**
పంట రుణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ) సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ముఖ్యమైందని ఈనెలాకరుకు కనీసం 80 శాతం రుణాలు ఇవ్వాలన్నారు. బ్యాంకు బిజినెస్ కరెస్పాండెంట్లను పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. జగనన్న తోడు కార్యక్రమంలో బ్యాంకులు బాగా చేశారని ఆయన ప్రశంసించారు. పిఎం స్వనిధి సంబంధిత దరఖాస్తులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆయన సూచించారు. పిఎంఇజిపి పథకం కింద తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించిన కారణాలు సమర్పించాలని ఆదేశించారు. జాయింట్ లయబిలిటీ గ్రూపులకు ప్రాధాన్యతా క్రమంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 600 కొత్త గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ రైతులతో జాయింట్ లయబిలిటీ గ్రూపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ ఫలసాయాలు, ఇతర పంటల దిగుబడి సమయంలో దళారులు ప్రవేశించి గిరిజన రైతులను మోసగించే అవకాశాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. ఎటువంటి చర్యలకు అవకాశం లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ రైతులకు రుణాలు మంజూరు చేయాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలియజేశామని అన్నారు.

బ్యాంకు గ్యారంటీ విడుదల చేయాలి
జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఇందుకు బ్యాంకులు రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలు తక్షణం ఇవ్వాలని ఆదేశించారు. రిజర్వ్ బ్యాంకు అధికారి పిఎం పూర్ణిమ మాట్లాడుతూ అన్ని బ్యాంకుల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రాధాన్యతా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ టి.నాగార్జున మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో జాయింట్ లయబిలిటీ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లాలో జరుగుతోందని, అందులో అర్హులందరికీ బ్యాంకు సేవలు అందించాలని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, సివిల్ సప్లరు జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, బిసి, సాంక్షేమశాఖ ఇడిలు ఎస్.కృష్ణ, ఎం.డి.గయాజుద్దీన్, డిఎస్ఒ ఆర్.శివప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, టిపిఎంయు ఎపిడి వై.సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## దళిత మహిళకు దక్కని న్యాయం

- ట్రాక్టర్ కోసం 50 రోజులుగా పోరాటం

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా శ్రీ రంగపురం మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ సైదమ్మ పై దాడి చేసి ఆమె ట్రాక్టర్ ని ఎత్తుకెళ్లిన నిందితులు బుక్క ఆనందు, సునీత, అరుణమ్మ, శంకర్, సాయి లను శిక్షించి తన ట్రాక్టర్ ని తనకు వేంటనే అప్పజెప్పాలని గత 50 రోజులుగా శ్రీరంగాపూర్ మండలం కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ స్పందించని అధికారులు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓట్లకు సీట్లకు ఓట్లకు కుదించి చిన్న సమస్యలు కూడా పరిష్కరించకుండా పోరాటాల ద్వారా తెచ్చుకున్న తెలంగాణలో పోరాటాలను అవమాన పరుస్తున్నా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికైనా ఆమె ట్రాక్టర్ ను ఆమెకు వెంటనే అప్పుజెప్పిలని ఈ గోవిందు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి,రాష్ట్ర సహాయ కార్యదర్శి అధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధితులు సైదమ్మ , శాంతన్న, వెంకటమ్మ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ వినియోగించుకున్న ఓటర్లు

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో ఫారం12 డి ద్వార హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న 437 మంది ఓటర్లకు మంగళవారం హెూమ్ ఓటింగ్ నిర్వహించడం జరిగిందని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. నవంబర్ 21. 22. తేదీలలో రెండు రోజులపాటు హెూమ్ ఓటింగ్ నిర్వహించేందుకు రూట్ మ్యాప్ తయారు చేసుకోగా మంగళవారం 143 మంది తమటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ స్వంత ఇంట్లోనే ఉపయోగించు కున్నారు. ప్రణాళిక ప్రకారం 226 మందికి హెూమ్ ఓటింగ్ నిర్వహించేందుకు రూట్ మ్యాప్ చేసుకోగా మొదటి రోజు కేవలం 143 మందికి ఓటింగ్ జరిగిందని అన్నారు. మిగిలిపోయిన ఓటర్లకు 23 వ తేదీన హెూమ్ ఓటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. రేపటి షెడ్యూల్ ప్రకారం రేపు హెూమ్ ఓటింగ్ జరుగుతుందని తెలియజేశారు. మంగళవారం జరిగిన ఓటింగ్ లో 52 మంది 80 సంవత్సరాలు పైబడిన వారు 91 మంది దివ్యాంగులు తమ ఓటును వినియోగించుకున్నారు.

## హత్యకు కుట్ర జరుగుతుందంటున్న రవిశంకర్..

- ఓటమి భయంతోనే అరోపణలంటున్న కాంగ్రెస్



**టీ మీడియా, నవంబర్ 21, కరీంనగర్:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండిలో ఎన్నికల యుద్ధం తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. కుట్రలు, హత్యాయత్నాలు తెరపైకి రావడంతో చొప్పదండి రాజకీయం హీటెక్కిపోతోంది. తనను హత్య చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థి ప్రయత్నిస్తున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవి శంకర్. ఆరోపణలు చేయడమే కాదు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు రవి శంకర్. అయితే, ఓటమి భయంతోనే రవిశంకర్ కొత్త డ్రామా మొదలుపెట్టారంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం.మొన్నటి వరకు ప్రశాంతంగా జరిగిన ఎన్నికల ప్రచారానికి ఇప్పుడు హత్య రాజకీయాలు తెరపైకి వచ్చాయి. తన చంపేందుకు కుట్ర జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే రవిశంకర్ అరోపిస్తున్నారు. అయితే ఓటమి భయంతోనే దిగజారుడు రాజకీయాలకు తెర లేపుతున్నారని కాంగ్రెస్ అంటుంది. ఏ విచారణకైనా తాము సిద్ధం అంటూ సవాల్ విసురుతున్నారు కాంగ్రెస్ పార్టీ నేతలు.కరీంనగర్ జిల్లా చొప్పదండి లో రాజకీయాలు ఎప్పుడూ ప్రశాంతంగా సాగుతాయి. హింసా దాడులకు తావులేకుండా ప్రచారం కొనసాగుతుంటుంది. కానీ ఈసారి అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడిన కొద్దీ, హత్య రాజకీయాలు కూడా ముందుకు వస్తున్నాయి. స్వయంగా సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రవిశంకరే తనకి ప్రాణహాని ఉందని ప్రకటించడం కలకలం రేపుతోంది. ఇప్పటికే రెండు సార్లు దాడులకు తెగబడ్డారని, ప్రాణాలతో బయటపడి తప్పించుకున్నానని వెల్లడించారు.అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. మిడ్ మానేరు నిర్వాసితుల ఆందోళన చేస్తుంటే ఇలాంటి హత్య అరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్యగా చెబుతున్నారు. ఓటమి ఖాయం కావడంతోనే ఎమ్మెల్యే రవిశంకర్ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారని అంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం. రవిశంకర్ అరోపణలకి కాంగ్రెస్ నేతలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇప్పటికే రవిశంకర్ ఈ వ్యవహారం పైనా పోలిసులకి ఫిర్యాదు చేశారు.



## హెూమ్ ఓటు పట్ల ఆనందం వ్యక్తం

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో 80 సంవత్సరాల వయసు పైబడిన వారు దివ్యాంగులకు మంగళవారం ఉదయం నుండి హెూమ్ ఓటింగ్ ప్రారంభమైంది. జిల్లా పౌర సరఫరాల అధికారి వనపర్తి మండలం లోని చినుగుట పల్లి. చిట్యాల గ్రామంలో జరుగుతున్న హెూమ్ ఓటింగ్ ను పరిశీలించారు. చిట్యాల గ్రామానికి చెందిన వి. రేణుక తండ్రి ఆంజనేయులు దివ్యాంగురాలు తన ఓటు హక్కును తన ఇంటి వద్దనే వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. చిట్యాల గ్రామంలో 12 మంది హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. చిన్ను బాయ్ భర్త నారాయణ 92 సంవత్సరాల వయసు కలిగి ఓటరు సైతం తన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. తను నడవకేనని ఇక నా ఓటు వేయలే నాని బాధపడ్డాను కానీ ఇంటి వద్దకే వచ్చిఓటు వేయించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్

**టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో :**




పూర్వపు విద్యార్థుల టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సితార ఫంక్షన్ హల్ లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య సోదకులకే విద్య సాధకుడిగా ఎదుగుతారు .రేపటి మన ప్రాంతపు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాం. అన్ని వనరులు ఉంది కూడా 10 ఏండ్ల కింద వరకు చాలా కష్టాలు ఎదురుకున్న సందర్భంగా మారాయి. దుఃఖం, వేదన మీద వచ్చిన పాటలు మనసు బాధను గుర్తుకువస్తాయి.కడుపు నిండితే చాలు అనుకునే స్థితి నుండి గడిచిన 10 ఏండ్లలో సౌకర్యవంతమైన జీవితం వరకు వచ్చింది.వనపర్తి లో ఎన్నో విద్య సంస్థలను తీసుకుని రావడం జరిగింది. సమైక్య రాష్టంలో రెండు లిఫ్ట్ లను ఆ రోజుల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డి తీసుకుని రావడం ఆ రోజుల్లో చాలా హర్షించదగ్గ విషయం. ప్రజల అభివృద్ధి చేయాలనే తపనతో పరుగులు పెడుతున్న సమయంలో కొందర్ని చూడలేక పోవచ్చు అంతే తప్ప వేరే ఉద్దేశ్యం కాదు తప్పుగా అనుకోవద్దు. అపజయాన్ని ఎదురుకున్న వాడే విజయాన్ని వరించగలరు.విద్యావంతులు మేధావులు మాట్లాడే మాటలు కూడా కొన్ని సందర్భాలు ఆలోచింప జేసేలా ఉంటాయి. వనపర్తి నియోజకవర్గంలో సూరవరం ప్రతాప్ రెడ్డి నుండి మొదలుకుని నేటి వరకు పని చేసిన ఎమ్మెల్యేలు విద్యావంతులు అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలోని అంశాలను అమలు పరిచిన పార్టీ బిఆర్ఎస్ ఉమ్మడి రాష్టంలో తెలంగాణ విభజన జరిగితే ఎం జరుగుతుంది అనే అంశం పై దాదాపు రెండు గంటల సేపు మాట్లాడడం జరిగింది. అప్పుడు మాట్లాడిన మాటలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత చాలా వరకు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కండ్ల ముందు పెట్టింది. అనుక్షణం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని చూసి పార్టీలో చేరడం జరిగింది.

**మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు :** ఖిల్లా ఘనపురం నుండి మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ యువకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి , జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ , మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**టీ మీడియా, నవంబర్ 14, లక్షెట్టిపేట :**
అంబేద్కర్ ఆశయ సాధనకై అంబేద్కర్ వాదులంతా కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని మోదెలలో అంబేద్కర్ యువజన సంఘం నెహ్రూ నగర్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్ తో కలిసి మాట్లాడుతూ బహుజనులు నేడు అంబేద్కర్ ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్తులో అంబేద్కర్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.




## బిజెపి కి ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధిలో సత్తా చూపిస్తుంది

- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్

**టీ మీడియా, నవంబర్ 21, రామకృష్ణాపూర్ :**
చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రాజీవ్ చౌక్ లో మంగళవారం సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్, బిజెపి కార్యకర్తలు ఇంటింటికి, గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపిస్తే మీలో ఒకడిగా,మీకు అందుబాటులో ఉండి చెన్నూరు నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని చెప్పారు. తనను అసెంబ్లీకి పంపిస్తే మొదటి వారంలోనే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అభ్యర్థులు కోట్లు ఖర్చుపెట్టి టికెట్ సంపాదించారు. బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ దత్తపుత్రుడుగా టికెట్ సంపాదించారు కానీ బిజెపి పార్టీ ఒక సామాన్యునికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించిందంటే బిజెపి పార్టీ గొప్పతనం ప్రజలు అర్థం చేసుకోవాలని అభ్యర్థించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే హైదరాబాద్ కే పరిమితం అవుతారని విమర్శించారు.తనను గెలిపిస్తే మీతో ఉంటూ ప్రతి కష్టంలో పాలుపంచుకుంటానని అన్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే బిజెపి పార్టీ అభివృద్ధిలోసత్తా చాటుతుందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరు ముళ్ళ పోశం,జిల్లా కార్యవర్గ సభ్యులు కళాధర్ రెడ్డి, బంగారు ప్రసాద్, దండు రాజేందర్, గజ్జల వెంకన్న,బుద్ధసాని శ్రీనివాస్, పాల రాజయ్య, ఓరుగంటి సాయి,కుమ్మరి రామ్ కిషోర్, వైద్య శ్రీనివాస్, మహిళా నాయకురాలు వేముల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు ఎన్నికలు సమర్థవంతంగా జరిగేలా సహకరించాలి

**టీ మీడియా, నవంబర్ 21, లక్షెట్టిపేట :**
లక్షెట్టిపేట, దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని టిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ తో పాటు అన్ని పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మంగళవారం అసెంబ్లీ ఎన్నికల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా,సమర్థవంతగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు చూడాలన్నారు. పోలీసుల విధులకు సహకరించాలని,ఎవ్వరు కూడా పిఓ అనుమతి లేకుండా బూత్ లోనికి వెళ్లకూడదన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా సివిజిల్ అప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని అందులో పిర్యాదు చేయాలన్నారు. మంచిర్యాల జిల్లాలో పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు ముగుస్తుందని,4 లోపు పోలింగ్ కేంద్రం లోపల ఉన్నవారు మాత్రమే ఓటు వినియోగించుకునే అవకాశం ఉంతుందని,పోలింగ్ కేంద్రాల వద్ద జనం గుంపులుగా ఉండరాదు అని తెలిపారు.ఎన్నికల కోడ్ ప్రకారం 48 గంటల ముందు ఎటువంటి ప్రచారం చేయరాదు అని మైకులు వాహనాలు తిరగకూడదని సీఐ తెలిపారు. ఎవరైనా గొడవలు పడ్డ, గొడవలకు ప్రేరేపించే ప్రయత్నం చేసినా కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో లక్షెట్టిపేట ఎస్సై లక్ష్మణ్,దండేపల్లి ఎస్సై ప్రసాద్, ఎస్సై రామయ్య,పోలీసు సిబ్బంది, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల చేసిన సిఎం జగన్

**టీ మీడియా, నవంబర్ 21, అమరావతి :**



ఓఎన్జీసీ పైపులైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులను విడుదల చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం విడుదల చేశారు. మంగళవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. పైపులైను ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.69,000 చొప్పున మొత్తంగా రూ.161.86 కోట్లను సీఎం బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ... సిఎం ఈరోజు తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద మత్స్యకారులకు మేలు చేసే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గనాల్సి ఉంది. తిరుపతిజిల్లా వాకుడు మండలం రాయదరువు వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు, పులికాట్ సరస్సు ముఖద్వారం పునరుద్ధరణ పనుల సహా మరికొన్ని పనులను సిఎం ప్రారంభించాల్సి ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ముఖ్యమంత్రి తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భూకంపం.. 4.1 తీవ్రత

**టీ మీడియా, నవంబర్ 21, కాబూల్:**




అఫ్గానిస్థాన్‌లో స్వల్ప భూకంపం వచ్చింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దేశ రాజధాని కాబూల్ పట్టణానికి పశ్చిమాన 4.1 తీవ్రతతో భూమి కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. మంగళవారం తెల్లవారుజామున 12.03 గంటలకు భూకంపం వచ్చిందని, భూకంప కేంద్రం కాబూల్‌కు పశ్చిమాన ఉందని వెల్లడించింది. భూ అంతర్భాగంలో 73 కిలోమీటర్ల లోతులో ప్రకంపణలు చోటుచేసుకున్నాయని పేర్కొంది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదని అధికారులు తెలిపారు. గత నెల 26న కూడా అఫ్గానిస్థాన్‌లో భూకంపం వచ్చింది. తెల్లవారుజామున 1.09 గంటలకు 4.3 తీవ్రతతో భూమి కంపించింది. అంతకుముదు హెరాత్ ప్రావిన్స్‌లో వచ్చిన భూకంపం వల్ల 4 వేల మందికిపైగా మరణించారు.

## ఆర్ఆర్‌టీఎస్ ప్రాజెక్టకు 415 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేయండి

- ఢిల్లీ సర్కారును ఆదేశించిన సుప్రీంకోర్టు

**టీ మీడియా, నవంబర్ 21, న్యూఢిల్లీ:**



వాణిజ్య ప్రకటనల కోసం కేటాయించిన నిధుల్లోని సుమారు రూ.415 కోట్లను ఆర్ఆర్‌టీఎస్ ప్రాజెక్టుకు బదిలీ చేయాలని ఢిల్లీ సర్కారును సుప్రీంకోర్టు ఆదేశించింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ వారం రోజుల లోగా డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయకుంటే, అప్పుడు ఈ ఆదేశాల్లో తక్షణమే అమలులోకి వస్తాయని జస్టిస్ సంజయ్ తెలిపారు. తమ ఆదేశాలను తప్పకుండా పాటించాలని ధర్మాసనం తెలిపింది. ఆ బెంచ్‌లో జస్టిస్ సుధాన్షు దులియా ఉన్నారు. గత మూడేళ్ల నుంచి ఢిల్లీ ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్ల కోసం 1100 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది 550 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధుల నుంచి కొంత భాగాన్ని సెమీహైస్పీడ్ రీజినల్ రెయిల్ సర్వీస్ ప్రాజెక్టుకు కేటాయించాలని కోరుతూ సుప్రీం ఆదేశించింది. ఢిల్లీ, మీరట్, అల్వార్, పానిపాట్ కోసం ఆర్ఆర్టీఎస్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టును చేపట్టారు. అడ్వర్టైజ్మెంట్ కోసం ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించారని, ఆ నిధుల నుంచి 415 కోట్లను ఆర్ఆర్టీఎస్‌కు రెండు నెలల్లో ఇవ్వాలని జూలై 24వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.